ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 10, 2016,
ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– I, నంబరు–3,
మన్మథ నామ సం. ఫాల్గుణ శు.2

**THURSDAY, THE 10TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - I, NO.3**

**20TH PHALGUN 1937 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

గురువారం, మార్చి 10, 2016.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

(1) ప్రశ్నోత్తరాలు

(2) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

(అ) 2012–13 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్, 37వ వార్షిక నివేదిక (1956, కంపెనీల చట్టంలోని సెక్షన్ 619–ఎ (3)) ప్రతి సమర్పణ.

(ఆ) 2013–14, 2014–15 సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, వార్షిక నివేదిక (1974, నీటి చట్టంలోని సెక్షన్లు 39,40 ) ప్రతుల సమర్పణ

(3) ప్రత్యేక ప్రస్తావన

(4) 2016–17 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ : పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి. నారాయణ సమర్పిస్తారు

(5) 2016–17 సంవత్సరానికి వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్ సమర్పణ : కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి శ్రీ కె. అచ్చన్నాయుడు సమర్పిస్తారు

----

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్**

**గురువారం, 10వ తేది, మార్చి, 2016**

**----**

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

**----**

MR.CHAIRMAN: First Question… Minister for Transport, Roads & Buildings.. Mr. Sharif Mohammed Ahmad garu.. Please put your Question…

SRI SHARIF MOHAMMED AHMAD(Assembly constituency): Sir, I put the question.

MR.CHAIRMAN: Raghunatha Reddy garu… all the Ministers are attending Cabinet Meeting మీరొక్కరే కాదు. కాబట్టి, ఉ.10.25 వరకు మనం క్వశ్చన్ అవర్ తీసుకుని, మళ్లీ 11.00 గంటల తరువాత, we will continue other questions also.

డా.పల్లె రఘునాథరెడ్డిః అలాగే సార్.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసన ససభా నియోజకవర్గం) : సార్, సభలో ఉన్న సభ్యులు వేసిన ప్రశ్నల వరకు చర్చ జరపండి.

మిస్టర్ ఛైర్మన్ః అట్లాగే చేద్దాం.

MR.CHAIRMAN: Mr. Sharif Mohammed Ahmad garu.. Please put your Question…

## 1. ప్రశ్నోత్తరాలు

### నర్సాపురం–సఖినేటిపల్లి మధ్య వంతెన

ప్రశ్న నెం.8909 (21)
శ్రీ షరీఫ్ మహమ్మద్ అహ్మద్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు – భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తూర్పు గోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలోని నరసాపూర్ మరియు సఖినేటిపల్లి మధ్య వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు (శ్రీ సిద్ధా రాఘవరావు):

అ) అవునండీ.

ఆ) బిఓటి (వార్షిక) విధానంలో చేపట్టడానికి మెస్సర్స్ మెటాస్ వశిష్ట వారధి లిమిటెడ్‌కు పనిని అప్పగించడమయింది. అయితే, నిర్దేశించిన సమయం లోపల గుత్తేదారు ఆర్థిక ముగింపును సాధించనందున 2011, ఏప్రిల్‌లో ప్రభుత్వం ఈ కాంట్రాక్టును రద్దు చేసింది. గుత్తేదారు ప్రభుత్వ చర్యను సవాలుచేస్తూ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలు చేసి, తేది.20-04-2011 తేదీన స్టే ఉత్తరువులను పొందారు. పరిష్కారం కోసం గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు ఇంకా పెండింగులోనే ఉంది.

శ్రీ షరీఫ్ మహమ్మద్ అహ్మద్ః అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం తీర ప్రాంతంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే వారధి ఏదైతే ఉందో అది శతాబ్ధ కాలం నుండి అక్కడ ఉండే ప్రజల ఆకాంక్ష, కోరిక. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే 1982లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు ఆ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఆ తరువాత ప్రజల ఆకాంక్ష మేరకు స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు గారు 1985లో అక్కడ శంకుస్థాపన చేశారు. అదేరకంగా 2009లో సర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు కూడా అదే వారధి కోసం శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సభ దృ ష్టికి తీసుకువస్తున్నాను.

ఇంత ఆవశ్యకతను గుర్తించి, ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపన చేసిన ఈ వారధి సుమారుగా మూడు లక్షల మంది సౌకర్యానికి ఉపయోగపడే వారధిగా ఉంది. అంతేగాకుండా, ఓఎన్‌జిసి కార్యకలాపాలు కూడా అక్కడ జరుగుతున్నాయి. అక్కడ ఫెర్రీ ఏదైతే ఉందో దానికి  సంవత్సరానికి కోటీ డెబ్బై లక్షల రూపాయలతో వేలం పాట జరుగుతోంది. అయితే, మైటాస్ కంపెనీ వారు బిఓటి క్రింద ఆ బ్రిడ్జి నిర్మాణ పనులు చేజిక్కించుకున్నా నేటికీ పూర్తి చేయలేని పరిస్థితి ఉంది. మైటాస్ అనేది సత్యం కంపెనీకి సంబంధించిన, దివాళా తీసిన కంపెనీ అని ఈనాడు ప్రపంచమంతటికీ తెలుసు. అటువంటి కంపెనీ ఇవాళ స్టే తీసుకువచ్చి కొనసాగుతోంది. ఇప్పటికే 5 సంవత్సరాలు గడిచిపోయింది. మరి ఇప్పటికైనా ఆ స్టేని వెకేట్ చేసి, ప్రజల ఆకాంక్ష మేరకు ఆ వారధిని కట్టడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి వినయపూర్వకంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఆ క్వశ్చన్ వేయడానికి విజయభాస్కర్ రెడ్డి గారి దగ్గర నుండి మొదలుపెట్టారు. టైం లేదు కదండీ.

శ్రీ షరీఫ్ మహమ్మద్ అహ్మద్ః అవన్నీ చెప్పాలి కదా అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ః గవర్నమెంట్ దగ్గర ఆ రికార్డు ఉందండీ.

శ్రీ షరీఫ్ మహమ్మద్ అహ్మద్ః ప్రజల యొక్క ఆకాంక్షలు చెప్పాల్సిన అవసరముంది కాబట్టే చెప్పాను.

MR.CHAIRMAN: You have to save the time.

శ్రీ సిద్ధా రాఘవరావుః అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు పెద్దలు..

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, ఒక్క నిమిషం.

మిస్టర్ ఛైర్మన్ః మెయిన్ క్వశ్చన్ ఆయన (శ్రీ షరీఫ్ మహమ్మద్ అహ్మద్) వేశారు. మంత్రి గారు సమాధానమిచ్చాక, I will call your name.

శ్రీ సిద్ధా రాఘవరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి సంబంధించి మేము అధికారంలోకి వచ్చిన తరువాత తేదీ.06.05.2015న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అడ్వకేట్ జనరల్ గారికి మా డిపార్టుమెంటు నుండి, చీఫ్ సెక్రటరీ గారి నుండి ఒక లెటర్ కూడా వ్రాయడం జరిగింది. దీని మీద కూడా పర్స్యూ చేసి ఇమ్మీడియట్‌గా హైకోర్టులో ఉన్న స్టేని వెకేట్ చేయించిన తరువాత కొత్తగా డిజైన్స్ తయారు చేయించి, టెండర్లు పిలిచి ఇమ్మీడియట్‌గా బ్రిడ్జి నిర్మాణాన్ని చేస్తాం. అక్కడ ఆ బ్రిడ్జి ఆవశ్యకత ఉందన్నారు. కాబట్టి, ఇమ్మీడియట్ టేకప్ చేసి, అక్కడున్న ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా బాధ్యతలు తీసుకుని ముందుకుపోతాము.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఆర్ అండ్ బి డిపార్టుమెంటు పరిధిలో బ్రిడ్జిలు లేనటువంటి రోడ్లు అంటే అవి హైలెవల్ కావొచ్చు, లో లెవల్ కావొచ్చు, కాజ్‌వేలు కావొచ్చు. రాష్ట్రంలో ఏ మేరకు ఉన్నాయి? వాటినేమన్నా అసెస్ చేసి పెట్టారా? అసెస్ చేసి పెడితే భవిష్యత్తులో మనకి మంచి లాభం ఉంటుందని పెద్దలు అంటున్నారు. అలాంటి అసెస్‌మెంట్ చేయవలసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి (స్థానిక సంస్థలు – విశాఖపట్నం) ః సార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టూరిజం మీద చాలా శ్రద్ధ తీసుకుంటోంది. This bridge is very important to connect Konaseema area. కోనసీమ అనేది ఒక ఐ ల్యాండ్. అక్కడ రావులపాలెం దగ్గర లోపలకు వెళ్లడానికి దారుంది గానీ, నర్సాపురం వైపు బయటకు వెళ్లడానికి దారి లేదు. ఎప్పటినుండో ఇది అక్కడున్న ప్రజల ఆకాంక్ష. అదిప్పటికీ నెరవేరలేదు. Sakhinetipalli itself is a tourism place. అదీ నెరవేరలేదు. అందువల్ల ఇంత తాత్సారం చేయడం మన ప్రభుత్వానికి, మనకీ కూడా నష్టం. ఎందుకంటే టూరిజం పెరగాలంటే కోనసీమలో ఈ బ్రిడ్జి చాలా అవసరం.

శ్రీ సిద్ధా రాఘవరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చంగల్‌రాయుడు గారు అడిగిన దానికి తప్పకుండా రోడ్డు కనెక్టివిటీ ఉన్న బ్రిడ్జెస్ ఎక్కడైతే ఉన్నాయో వాటన్నింటినీ కూడా ఐడెంటిఫై చేసి, వాటికి సంబంధించిన అన్ని డిపిఆర్‌లు కూడా తయారు చేయించి దగ్గరపెట్టుకుంటాం. ఎందుకంటే, అవసరాన్నిబట్టి అప్పటికప్పుడు తయారు చేయాలంటే

లేటవుతుంది కాబట్టి ఆ నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అట్లాగే, గౌరవ సభ్యులు మూర్తి గారు మాట్లాడుతూ ఈ కోనసీమకు సంబంధించి టూరిజం డెవలప్‌మెంట్ గురించి మాట్లాడటం జరిగింది. Still it is a long pending bridge. అందువల్ల గతేడాది 5 వ నెలలో ఏజీ గారికి లేఖ వ్రాయడం జరిగింది. నేను కూడా పర్సనల్‌గా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి పర్స్యూ చేసి ఇమ్మీడియట్‌గా స్టే వెకేట్ చేయించి న్యూ డిజైన్స్ తయారు చేయించి టెండర్లు పిలుస్తాము.

## అక్రమంగా ఇసుక త్రవ్వకాలు

ప్రశ్న నెం. 8851 (22)

సర్వశ్రీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, మొహ్మద్ జానీ, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అక్రమ ఇసుక త్రవ్వకాలపై సమాచారాన్ని అందించేందుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ప్రభుత్వంతో సంప్రదించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) గత 2 సంవత్సరాల నుండి ఇసుక అక్రమ త్రవ్వకంలో ప్రమేయమున్న వారిపై తీసుకున్న చర్యకు సంబంధించి జిల్లా వారీ వివరాలేమిటి?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత):

అ) అవునండీ. పశ్చిమ గోదావరి జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకానికి సంబంధించి “రెడీనెస్ ఫర్ ఎంపవర్‌మెంట్ త్రూ లెజిటిమేట్ యాక్షన్" ౯ (రేలా) కు జనరల్ సెక్రటరీ అయిన కొండూరి రమేష్ బాబు మరియు పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం మండలం మాజీ మండలాధ్యక్షులు శ్రీమతి వరలక్ష్మీ గారలు కొత్త ఢిల్లీలోని గౌరవ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఓ.ఎం.నెం. 516/2015ను దాఖలు చేశారని తెలియజేయడమయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఎన్‌జిటిలో కౌంటరు అఫిడవిట్‌ను దాఖలు చేసింది. నమోదు చేసిన అక్రమ ఇసుక త్రవ్వక కేసుల వివరాలు, విధించిన జరిమానా వివరాలు ఈ క్రింది విధంగాఉన్నాయి:

ఆ)

| వరుస సంఖ్య | సంవత్సరం | ఇసుక అక్రమ త్రవ్వకంపై నమోదైన కేసులు | విధించిన జరిమానా (రూ.లక్షలలో) |
|---|---|---|---|
| 1. | 2014 – 15 | 57 | 104.74 |
| 2. | 2015–16 | ఎటువంటి కేసులు ప్రభుత్వ దృష్టికి రాలేదు. | |

ఇ) ఇసుక అక్రమ త్రవ్వకాలలో ప్రమేయమున్న వ్యక్తులపై ఎటువంటి కేసులు నమోదు కాలేదు.

ఉ. 10.10

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు – గుంటూరు) : ఇసుక అక్రమ త్రవ్వకాలు అనేది ఇటీవల కాలంలో ఒక సెన్సేషనల్ ఇష్యూ. ఈ అంశాన్ని రెడీనెస్ ఫర్ ఎంపవర్‌మెంట్ త్రూ లెజిటిమేట్ యాక్షన్ (రేలా) సంస్థ వారు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, న్యూ ఢిల్లీ వరకు తీసుకెళ్లారు. దానిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు ప్రభుత్వం వద్ద నుండి సమాచారాన్ని కోరారు. హైకోర్టులో కేసులు ఉన్నాయి. ఇవి కాక మీడియాలో కూడా బహుశః ఈ ఇష్యూ మీద వచ్చినన్ని కథనాలు మరి దేనిమీదా రాలేదు. ఒక పత్రికలో మాత్రమే కాదు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి, టైమ్స్ ఆఫ్ ఇండియాలో కూడా వచ్చాయి. ఇన్ని పత్రికలలో ఇసుక అక్రమ త్రవ్వకాలున్నాయని వచ్చాయి. ఇంత జరిగిన తరువాత ఈనాడులో స్పెసిఫిక్‌గా నలుగురు మంత్రులు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారు, 36 మంది ఎమ్ఎల్ఏలు ముగ్గురు ఎమ్ఎల్‌సిలు ఇన్‌వాల్వ్ అయ్యారు, ఇద్దరు జడ్‌పి ఛైర్మన్‌లు, ముగ్గురు ఎమ్.పిలు వీళ్లు కాక అనేకమంది ప్రజాప్రతినిధులు ఉన్నారని చాలా వివరంగా వచ్చింది. ఆ మధ్యన మనకు తెలిసిన ఉదంతం ఏమిటంటే, ఒక మహిళా ఎమ్ఆర్‌వో ఆ అక్రమాలను ఆపడానికి వెళితే అక్కడ ఒక ప్రజాప్రతినిధి ఆవిడను అవమాన పరచడం జరిగింది. ఇన్ని వచ్చిన తరువాత, అక్రమ ఇసుక త్రవ్వకాలపై కనీసం ఒక్క ఎన్‌క్వైరీ కూడా వేయలేదు. ఇప్పటికైనా ఒక ఎన్‌క్వైరీ వేయమని మేము డిమాండ్ చేస్తున్నాము.

మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో "బి","సి" ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలకు పొంతన లేదు. "బి"ప్రశ్నలో 57 కేసులు తీసుకున్నాము, రూ.104.74 లక్షలు వసూలు చేశామని అన్నారు. "సి" ప్రశ్నలో ఇసుక అక్రమ త్రవ్వకం జరిపిన వారిపై ఎటువంటి కేసులు నమోదు కాలేదని అంటున్నారు. అక్రమ త్రవ్వకాలు ఉన్నాయని చెబుతుంటే, ట్రాన్స్‌పోర్టు చేసినవారిపై మాత్రం కేసులు పెట్టారట. తరువాత ఒక సమావేశంలో ముఖ్యమంత్రిగారు కూడా ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిగిన మాట వాస్తవమేనని అన్నారుట. ఆయన కూడా ఒప్పుకున్నారు. అందుకని మేము దీనిపై ఒక జాయింట్ హౌస్ కమిటీ గానీ, ఒక జ్యుడీషియల్ ఎన్‌క్వైరీ గానీ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. అసలు ఇసుక పాలసీని ఎందుకు మార్చారు? అక్కడ అక్రమాలు జరిగాయనే కదా. అందుకే పాలసీ మార్చారు. లేకుంటే మార్చేవారే కాదు. కాబట్టి ఒక ఎన్‌క్వైరీ కమిటీ వేయమని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ మహ్మద్ జానీ (శాసన సభా నియోజకవర్గం) : అక్రమంగా ఇసుకను త్రవ్వినవారిపై కేసులు పెట్టాలి కదా. ఎందుకు పెట్టడం లేదు? ఇసుక అక్రమాల గురించి ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. ఆయనే అన్నప్పుడు కేసులు ఎందుకు పెట్టరు?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసన సభా నియోజకవర్గం) : అధ్యక్షా, గత రెండు సంవత్సరాల నుండి ఇసుక అక్రమంగా త్రవ్వినవారిపై తీసుకున్న చర్యలు ఏమిటి అంటే, ఎటువంటి కేసులు నమోదు కాలేదని మంత్రిగారు చెప్పారు. ఇక్కడ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయంటే, ఈ ఇసుక ర్యాంప్‌లు టౌన్‌లలో MEPMA పరిధిలో నడుస్తున్నాయి. మెప్మా, పి.డి. గారు డిఆర్‌డిఎ పి.డి. గారి పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

డిఆర్‌డిఎ పి.డి గారిని అడిగితే డబ్బులు ఇచ్చేది మాత్రమే నేను, నడిపించేది అంతా మెప్మా పిడి గారు అని చెబుతున్నారు. ఉదాహరణకు రాజమండ్రిలో బ్రిడ్జిలంక సొసైటీ అనేది ఉంది. ఆ సొసైటీలో 3 సమాఖ్యలు ఉన్నాయి. వాటిల్లో 2 సమాఖ్యలు తప్పు చేస్తున్నాయని ఒక సమాఖ్య నిలదీస్తే, అందుకు వారిలో వారు ఒక తీర్మానం లేకుండా, సొసైటీ యాక్టును పక్కకు పెట్టి దానిని సస్పెండ్ చేశామని చెబుతున్నారు. అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడ సబ్ కలెక్టర్ ఏదైనా నోటీసు పంపిస్తే సమాధానం ఇవ్వరు. మంత్రివర్యులు దీనిని నోట్ చేసుకుని సత్వరం ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. అక్కడ ఇప్పటికీ సబ్ కలెక్టర్ నోటీసులు ఇస్తే బ్రిడ్జిలంక సొసైటీ అధ్యక్షులు గానీ, కార్యదర్శి గానీ సమాధానం ఇవ్వరు. అకౌంట్స్ పట్టుకురమ్మంటే పట్టుకు రారు. మెప్మా పి.డి.గారు గానీ, డిఆర్‌డిఎ పి.డి. గానీ నోటీసులు ఇస్తే సమాధానం ఇవ్వరు. డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్‌ని (డిసివో) అడిగితే ఇది సొసైటీ పరిధిలోకి వస్తుంది, మాకు రాదని అంటున్నారు. దీనివెనక ఏవో బలమైన శక్తులు ఉండి వాళ్లని అకౌంట్స్ కూడా ఇవ్వనివ్వకుండా చేస్తున్నారు. సొసైటి యాక్ట ప్రకారం 3 నెలలకు ఒకసారి గానీ, ఏడాదికి గానీ ఆడిట్ చేయాలి కానీ దానిని కూడా చేయనివ్వకుండా కొందరు అడ్డంపడుతున్నారు. దీనివల్ల చాలా నష్టం వాటిల్లుతున్నది. బోర్డు సొసైటీ వాళ్ళ గోదావరిలోంచి ఇసుకను బయటకు తీసుకురావడానికి వాళ్లకు అయిన ఖర్చుకు కూడా సమాధానం ఇవ్వడం లేదు. ఇప్పటికీ ఆ కేసు నడుస్తున్నది. నేను రోజూ దానిపై ప్రెషర్ పెడుతున్నాను. వాళ్లు చేసిన పనికి డబ్బులు రాక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. దానిని తక్షణమే పరిష్కరించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారు ఇసుక అక్రమ త్రవ్వకాల్లో కొంతమంది సభ్యుల ప్రమేయం ఉందని అన్నారు. అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇసుక త్రవ్వకంపై జి.ఓ. నెం. 9495 ఇవ్వడం జరిగింది. ప్రభుత్వానికి ఇప్పుడున్న ఆర్థిక ఇబ్బందుల రీత్యా రెవెన్యూ పరంగా కూడా బాగానే వచ్చింది. అవన్నీ కూడా సొసైటీ సభ్యులకే ఖర్చుపెట్టడం జరుగుతోంది. అయితే, అందరి విజ్ఞప్తుల మేరకు కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్న మాట వాస్తవమే. సభ్యులు శ్రీ మహ్మద్ జానీ గారు చెప్పింది కూడా వాస్తవమే. వాస్తవ పరిస్థితులపై ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేస్తుంది. జి.ఓ. నెం. 9495 ప్రకారం మేము మహిళలతో రీచులను నడిపించే పద్ధతి మొదలుపెట్టాలని నిర్ణయం తీసుకున్నాము. అయితే, క్రింద స్థాయిలో ఇటువంటి సమస్యలున్నాయని అందరూ చెబుతున్నారు కాబట్టి, ఇప్పటివరకూ ఉన్న వాస్తవాలను తెలియచేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు శ్వేతపత్రం రిలీజ్ చేశారు. ఆ తరువాత చాలామంది విజ్ఞప్తులు ఇవ్వడం జరిగింది. ఆక్షన్ పెట్టి శ్యాండ్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న విజ్ఞప్తుల మేరకు జీ.ఓ.నెం. 9020 తీసుకురావడం జరిగింది. దరిమిలా, మొట్టమొదటిసారిగా ఆన్‌లైన్‌లో ఈ–ఆక్షన్ పెట్టడం జరిగింది. ఇక్కడ కూడా కొన్ని సమస్యలు రావడం గమనించి దేశంలో ఎవ్వరూ చేయనటువంటి, ముఖ్యంగా సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రిగారు మంచి ఆలోచన చేశారు. సామాన్య ప్రజల అవసరాల రీత్యా, సహజ వనరు అయినందున ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిదే. కాబట్టి, ఏవైనా అక్రమాలు ఖచ్చితమైన ఆధారాలతో మా దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు

తీసుకుంటాము. అలాగే, అక్రమ ఇసుక రవాణా విషయమై నిఘా విభాగం ద్వారా 293 కేసులు పెట్టడం జరిగింది. పోలీసులు 1861 కేసులు పెట్టడం జరిగింది. రెవెన్యూ శాఖ వారు 3,411 కేసులు నమోదు చేశారు. రూ. 11 కోట్ల 29 లక్షల మొత్తం పెనాల్టీ ద్వారా ప్రభుత్వం వసూలు చేసింది.

సభ్యులు శ్రీ ఆదిరెడ్డి అప్పారావుగారు సొసైటీల విషయం చెప్పారు. ఎవరైనా వివరాలు అడిగినప్పుడు, క్రింది స్థాయి అధికారులు తప్పకుండా అకౌంట్స్‌కు సంబంధించిన వివరాలను చెప్పవలసిన అవసరం ఉంది. మేము తప్పకుండా క్రింది స్థాయి అధికారులకు చెప్పి సమాచారం ఇవ్వవలసిందిగా చెబుతామని సభాముఖంగా తెలియచేస్తున్నాము.

జి.ఓ. నెం.1920 ప్రకారం 157 రీచెస్‌కు ఆక్షన్ వేయడం జరిగింది. 57 రీచెస్‌కు Environmental Clearance లు ఉన్నాయి. మిగతావాటికి కూడా త్వరగా Environmental Clearance లను తీసుకోమని చెప్పాము. మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనిని అంగీకరించడమైనది. ఉచిత ఇసుక విధానమనే గౌరవ సి.ఎం. గారి ఆలోచనను క్యాబినెట్ ఆమోదించింది. బ్రిడ్జిలు ఉన్నచోట ఇసుక త్రవ్వితే ఇబ్బంది కలుగుతుంది కాబట్టి, నిషేధించిన ప్రాంతాలలో తప్ప మిగతా అన్ని చోట్ల ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. కాబట్టి, గౌరవ సభ్యులు ఈ విషయాలను గమనించగలరని భావిస్తున్నాను. E.C. మరియు availability of sand ఎక్కడైతే ఉన్నదో వాటన్నింటినీ కలెక్టర్లు వెబ్‌సైట్‌లో పెడతారు. ఇప్పటికే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మొదలు పెట్టారు. నేను నిన్ననే కలెక్టర్లతో మాట్లాడాను. కృష్ణాజిల్లాలో కూడా మొదలు పెట్టారు. One by one అందరూ మొదలు పెడుతున్నారు.

ఉ. 10.20

కాబట్టి, ఆ ఇసుక రీచ్‌లలో ఉన్న ఇసుకను ప్రజలు వెళ్లి వారి అవసరాల రీత్యా, అంటే బాత్‌రూములు, గృహాలు మొదలైనవి ఏవి నిర్మించుకోవడానికైనా వారు ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లేలాగా ప్రభుత్వం ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రస్వామి గారూ, ఉ. 10.30 ని.లకు క్యాబినెట్ సమావేశం ఉందట. మంత్రులు ఆ సమావేశానికి వెళ్లి వచ్చిన తర్వాత 11 గంటలకు మళ్లీ క్వశ్చన్ అవర్‌ను కొనసాగిద్దాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (మైకు లేకుండా): అధ్యక్షా, ఆయన దగ్గరకు వచ్చినపుడే ప్రశ్న పోస్ట్‌పోన్ అవడం జరుగుతోంది.

మిస్టర్ ఛైర్మన్: లేదు, క్యాబినెట్ సమావేశం ఉండడం వల్ల సభను వాయిదా వేద్దాము. వేంకటేశ్వర్లు గారూ, we will meet at 11.00 AM because Cabinet Meeting is at 10.30 AM. Ministers have to attend the Meeting.

శ్రీ ఉమ్మారెడ్డి వేంకటేశ్వర్లు: అధ్యక్షా, వీరభద్రస్వామి గారిని ప్రశ్న వేయమనండి. మంత్రిగారు వచ్చిన తర్వాత సమాధానం ఇస్తారు.

SRI PALLE RAGHUNATHA REDDY: Thank you Sir.

MR. CHAIRMAN: The House is adjourned to meet again at 11 .00 a.m.

(Then the House was adjourned at 10.22 am)

**12-00 p.m.**

**THE HOUSE RE-ASSEMBLED AT 12-00 Noon.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: The remaining Eight Questions i.e. Q.Nos.9041 (23), 8898 (24), 9189 (25), 9111 (26), 9118 (27), 9078 (28), 8808 (29) and 9029 (30) are postponed to the next week.

Now, I will take up item No.II. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

2.**PAPERS LAID ON THE TABLE**:

1) A copy of the 37th Annual Report of the Andhra Pradesh Tourism Development Corporation Limited for the year, 2012-2013, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2) A Copy of the Annual Reports of the Andhra Pradesh Pollution Control Board for the years, 2013-2014 and 2014-2015, as required under Sections 39 and 40 of the Water Act, 1947.

**3.ప్రత్యేక ప్రస్తావన**

శ్రీ పి.జె.చంద్రశేఖర్‌రావు (శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, ఈ రోజు జాతీయ స్థాయిలో దేశంలోని అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు, ఎన్.జీ.ఓలు, ఉపాధ్యాయులు, అసంఘటిత, సంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మికులందరూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ అన్ని రాష్ట్రాల్లో జిల్లా రెవెన్యూ కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా 12 డిమాండ్ల మీద జరుగుతున్నటువంటి ఆందోళనలకు, ఉద్యమాలకు సరిగా స్పందించకుండా కార్మిక వ్యతిరేక సంస్కరణలకు ఊతమిస్తున్నటువంటి ఈ పరిస్థితులకు నిరసనగా మొత్తం భారతదేశంలో ఉన్నటువంటి కోటానుకోట్ల కార్మిక వర్గం తమ నిరసనను తెలియపరుస్తున్నది. మన దేశంలో ఉన్నటువంటి జాతీయ, గ్రామీణ బ్యాంకులన్నీ కూడా అధికారులతో సహా ఉద్యోగులందరూ కూడా సమ్మెను నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఈ సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టేలా ఈ సావధాన తీర్మానాన్ని ఆమోదించినందుకు మీకు ధన్యవాదాలు తెలియపరుస్తూ కృతజ్ఞతలతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, మంత్రిగారు బడ్జెట్ ప్రవేశపెట్టడానికిముందే ఈసారి ఏమి విచిత్రమోకానీ అన్ని దినపత్రికల్లో మరీ ముఖ్యంగా ఈరోజు ఈనాడు దినపత్రికలో ఏ ఏ ప్రభుత్వ విభాగాలకు ఎంతెంత కేటాయించారనేటటువంటిది కూడా వచ్చింది. It is not a prediction. It is a statement. ఇది ఎలా వస్తుంది సార్?

## 4. PRESENTATION OF ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2016-2017.

MR. CHAIRMAN: Now, presentation of Annual Financial Statement (Budget) for 2016-2017 by Sri P. Narayana, Minister for Municipal Administration and Urban Development and followed by presentation of Agriculture Budget by Sri K.Atchannaidu, Minister for Labour and Employment.

(Later, with the permission of the Hon'ble Chairman, on behalf of Sri Yanamala Ramakrishnudu, the Hon'ble Minister for Finance, Sri P. Narayana, the Minister for Municipal Administration and Urban Development presented the Annual Financial Statement (Budget) for 2016-17 to the House.)

2.30pm

## 5. Presentation of Agriculture and Allied Sectors Budget for 2016-2017 by Sri K. Atchanaidu, Minister for Labour and Employment.

MR. CHAIRMAN: Now, presentation of Agriculture and Allied Sectors Budget for 2016-2017 by Sri K. Atchanaidu, Minister for Labour and Employment.

(అనంతరం, గౌరవ అధ్యక్షుల వారి అనుమతితో కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖా మాత్యులు శ్రీ కింజరపు అచ్చన్నాయుడు గారు – వ్యవసాయం, అగ్రి ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు వేర్‌హౌసింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి తరఫున, 2016–2017 సంవత్సరానికి సంబంధించిన వార్షిక వ్యవసాయ–వ్యయ పట్టికను సభకు సమర్పించారు.)

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on Monday, the 14th March, 2016 at 10.00 a.m.

(Then, the House adjourned at 03.18 p.m.)

-------